# Department of Mathematics

# Activity: Analytical Skills

## Date: 21.02.2023

**Brief Report:** Department of mathematics is organised one day training programme on Analytical Skills 21.02.2023 at SAS Government Degree College Narayanapuram. In this programme Ch Sayam Babu Asst Prof Department of Training and Placement cell, P B Siddhartha Arts & Science Vijayawada is act as resource person




ABN ఆంధ్రజ్యోతి


భూములలో అక్రమణలపై బుధవారం సర్వే నిర్వహించారు.

**విద్యార్థులకు నైపుణ్యం అవసరం**

ఉంగుటూరు, ఫిబ్రవరి 22: ఆధునిక కాలంలో ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకోవడానికి నైపుణ్యం అవసరమని అధ్యాపకులు పి.బాబూరావు అన్నారు. ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ విశ్వేశ్వరరావు అధ్యక్షతన బుధవారం వర్క్‌షాప్ నిర్వహించారు. అధ్యాపకుడు శ్యాంబాబు సూచనలు ఇచ్చారు.

Date: 23/02/2023, Edition: ELURU(ELURU DISTRICT), Page: 8
Source : https://epaper.andhrajyothy.com

విశాలాంధ్ర

# నైపుణ్యాలతోనే పోటీ పరీక్షలలో విజయం



విశాలాంధ్ర - ఏలూరు : నారాయణపురం శ్రీఅరవింద శత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విశ్లేషణ నైపుణ్యాలపై ఒకరోజు కార్యశాల నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్ టి.కే విశ్వేశ్వరరావు మాట్లాడుతూ విశ్లేషణ నైపుణ్యాల ద్వారా అనేక సమస్యలకు పరిష్కార మార్గాలు కనుక్కోవచ్చని అన్నారు. కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ పి.బాబురావు మాట్లాడుతూ ఆధునిక కాలంలో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ఇటువంటి నైపుణ్యాలు ఎంతో అవసరం అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజయవాడ పి.బి సిద్ధార్థ కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకులు శ్యాం బాబు మాట్లాడుతూ సాఫ్ట్వేర్ రంగంలో, పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే విశ్లేషణ నైపుణ్యాలు ఎంతో అవసరమని తెలియజేసి విద్యార్థులకు వాటిలో గల మెళకువలను, నైపుణ్యాలను సాధించడంలో పాటించాల్సినటువంటి పద్ధతులను వివరణాత్మకంగా తెలిపి విద్యార్థుల చేత సాధన చేయించారు. ఈ కార్యక్రమంలో శ్రీ డి రెడ్డయ్య ,డాక్టర్ కొండా రవి తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## 24న జాన్ గూటెన్ బర్ జయంతి వేడుకలు

Date: 23/02/2023, Edition: 100(West Godavari), Page: 2
Source : https://epaper.visalaandhra.com/

epaper.eenadu.net



మాట్లాడుతున్న వాసుబాబు

## కళాశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి..

**ఉంగుటూరు, న్యూస్‌టుడే:** శ్రీ అరవింద శత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రణాళిక, అభివృద్ధి కమిటీ (సీపీడీసీ) నూతన కార్యవర్గ సమావేశం ప్రిన్సిపల్ టీకే విశ్వేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు మాట్లాడుతూ కళాశాలను మేటి విద్యా సంస్థగా తీర్చిదిద్దడంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సీపీడీసీ కార్యదర్శి సీతారామాంజనేయరాజు, సభ్యులు బుల్లిబ్బాయి, సాగిరాజు జానకిరామరాజు, శ్రీనివాసరాజు, త్రిమూర్తులు, మంగారావు తదితరులు పాల్గొన్నారు. ★ కళాశాల గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'విశ్లేషణ నైపుణ్యాలు'పై విజయవాడ పీబీ సిద్ధార్థ కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారి అవగాహన కల్పించారు. గణిత విభాగాధిపతి పుట్టా బాబూరావు మాట్లాడుతూ సిద్ధార్థ కళాశాలతో అవగాహన ఒప్పందంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

Date : 13/12/2023 EditionName : ANDHRA PRADESH( ELURU )
PageNo :

epaper.eenadu.net

## విశ్లేషణ సామర్థ్యంపై పట్టు అవసరం



శ్యాంబాబును సత్కరిస్తున్న ప్రిన్సిపల్

**ఉంగుటూరు, న్యూస్‌టుడే:** నారాయణపురంలోని శ్రీఅరవింద శత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విశ్లేషణ నైపుణ్యాలపై బుధవారం కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ టీకే విశ్వేశ్వరరావు మాట్లాడుతూ విశ్లేషణ నైపుణ్యాలపై పట్టు సాధిస్తే అనేక సమస్యలను పరిష్కరించవచ్చని సూచించారు. విజయవాడ పీబీ సిద్ధార్థ కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకుడు శ్యాంబాబు మాట్లాడారు. అనంతరం శ్యాంబాబును సత్కరించారు. అధ్యాపకులు రెడ్డియ్య, కొండా రవి తదితరులు పాల్గొన్నారు.

Date : 23/02/2023 EditionName :
ANDHRA PRADESH( WEST GODAVARI )
PageNo : 05

## విశ్లేషణ నైపుణ్యాలతో విజయం సాధ్యం



గణిత అధ్యాపకుడు డాక్టరు బాబూరావును సత్కరిస్తున్న దృశ్యం

ఉంగుటూరు : విశ్లేషణ నైపుణ్యాల ద్వారా విజయం పొందవచ్చునని విజయవాడ పీబీ సిద్ధార్థ కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకులు శ్యాంబాబు అన్నారు. బుధవారం నారాయణపురం అరవింద శత జయంతి ప్రభుత్వ కళాశాలలో గణిత శాస్త్రంపై విశ్లేషణ నైపుణ్యాలపై కార్యశాల నిర్వహించారు. సాఫ్ట్‌వేర్ రంగంలో పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు అవసరమైన మెళకువలను వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ విశ్వేశ్వరరావు అధ్యక్షత వహించారు. డి.రెడ్డయ్య, డాక్టరు కొండా రవి తదితరులు పాల్గొన్నారు.

## గణితశాస్త్ర నైపుణ్యాలపై విద్యార్థులకు శిక్షణ

ఉంగుటూరు, డిసెంబరు 12: నారాయణపురం శ్రీ అరవింద శత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఎనలిటికల్ స్కిల్స్‌పై మంగళవారం శిక్షణ ఇచ్చారు. విజయవాడ పీబీ సిద్ధార్థ కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ పీహెచ్.శ్యాంబాబు విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకుడు పుట్టా బాబూరావు, కొండా రవినిర్మల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.